క్లుప్తంగా

'ఫ్యామిలీ డాక్టర్'తో మేలు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌తో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని డి.గొనపపుట్టుగలో సోమవారం నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా తాను బీపీ, షుగర్‌ను పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలోనే 10 రకాల వైద్య పరీక్షలు, దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్‌కు మందులు పంపిణీ చేస్తుండడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బెందాళం కిరణకుమారి, ఎంపీటీసీ చందాన పూర్ణచంద్రుడు, జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విధులు నిర్వహించాలి



సమీక్షిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

కంచిలి: సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా వారికి కేటాయించిన విధులను నిర్వహించాలని ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని మఠం సరియాపల్లి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియపై సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు వీఆర్వో గోవింద్, మిగతా సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సామాజిక అంశాలతో సినిమాలు రావాలి



పురుషోత్తంను సత్కరిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

ఇచ్ఛాపురం రూరల్: ప్రస్తుతం సామాజిక అంశాలతో కూడిన చిత్రాలు రావాల్సిన అవసరం ఉందని రూరల్ ఎస్ఐ కె.రామకృష్ణ అన్నారు. 'ఎస్‌జీఎఫ్' చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం వహించిన పురుషోత్తం మజ్జిని సోమవారం ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ చిత్రం ఎంతో మంది యువకులను సేవా కార్యక్రమాల వైపు తీసుకెళ్లిందని, అంతేకాకుండా లాభాపేక్ష లేకుండా థియేటర్స్‌లో ఉచితంగా చిత్రాన్ని ప్రదర్శించడం గర్వకారణమన్నారు. మరిన్ని చిత్రాలు నిర్మించాలని ఆకాంక్షించారు.

అందుబాటులో నియోనాటల్ అంబులెన్స్



ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఈఎంటీ శ్రీనివాస్

టెక్కలి: అప్పుడే పుట్టిన చిన్నారులకు అత్యవసరంగా మెరుగైన వైద్యానికి నియోనాటల్ 108 వాహనాలు అందుబాటులో ఉన్నాయని ఈఎంటీ డి.శ్రీనివాస్ వెల్లడించారు. మండలంలోని రావివలస గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బందికి నియోనాటల్ వైద్య సేవలపై సోమవారం అవగాహన కల్పించారు. వాహనంలో వెంటిలేటర్, ఇంక్యూబేటర్, మానిటర్, సైరంజ్ అండ్ ఇన్ఫ్యూజన్ పంప్ తదితర అత్యాధునిక వైద్య పరికరాలు ఉంటాయన్నారు. ఇటువంటి వైద్య సేవలపై గ్రామాల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది మార్త, భాగ్యలక్ష్మి, రమణమ్మ, అంజలి, లక్ష్మీకాంతం, శశి తదితరులు పాల్గొన్నారు.

'హానిమన్ సేవలు మరువలేనివి'

కవిటి: వైద్యాన్ని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడంలో హోమియో వైద్య పితామహుడు శామ్యూల్ హానిమన్ చేసిన సేవలు మరువలేనివని సోంపేట ఎంపీపీ డాక్టర్ ఎస్.దాస్, కవిటి వైస్ ఎంపీపీ పూడి నేతాజీలు అన్నారు. సోమవారం హానిమన్ జయంతి సందర్భంగా జగతిలో స్థానిక వైద్యాధికారి దుర్గాప్రసాద్ పట్నాయక్‌తో కలిసి సర్పంచ్ పూడి వరప్రసాద్ ఆధ్వర్యంలో హానిమన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్‌గా జి.సీతారామ్మూర్తిని ప్రభుత్వం నియమించింది. ఇదివరకు ఇక్కడ పనిచేసిన టి.రాజగోపాలరావుకు పదోన్నతిలో భాగంగా బదిలీ కావడంతో, సీతారామ్మూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు.



కవిటి: డి.గొనపపుట్టుగలో ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



మందస: జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కోటబొమ్మాళిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న నాయకులు



ఇచ్ఛాపురం: స్టిక్కర్ అతికిస్తున్న తాడి ఆదిరెడ్డి తదితరులు

సంక్షేమాన్ని చెబుతూ..!



కాశీబుగ్గ: పలాస పెద్దవీధిలో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

జగనన్నే మన భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సోంపేట: బారువలో సంక్షేమాన్ని వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



కవిటి: వింధ్యగిరిలో జగనన్నే మా భవిష్యత్‌లో ఎంపీటీసీ కృష్ణారావు తదితరులు



వజ్రపుకొత్తూరు: కొమరల్తాడలో పోస్టర్ అతికిస్తున్న గురయ్యనాయుడు తదితరులు



ఇచ్ఛాపురం: కరపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



ఇచ్ఛాపురం రూరల్: అరకభద్రలో స్టిక్కర్లు అతికిస్తున్న ఎంపీపీ బోర పుష్ప



నందిగాం: మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహిస్తున్న జయరాం తదితరులు



వజ్రపుకొత్తూరు: పల్లివూరులో పోస్టర్లు ప్రదర్శిస్తున్న దృశ్యం



టెక్కలి: జగన్నాథపురంలో లబ్ధిదారులతో వైఎస్సార్‌సీపీ నాయకులు



కోటబొమ్మాళి: గంగరాంలో ఎంపీపీ ఉమ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు రూరల్: గరుడభద్రలో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న పార్టీ నాయకులు



సంతబొమ్మాళి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కంచిలి: గొల్ల కంచిలిలో పథకాలు వివరిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు రామదాసు తదితరులు



టెక్కలి: సీతాపురంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



కోటబొమ్మాళి: తర్లిపేటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న బాదాన మురళీధర్ తదితరులు



నందిగాం: నర్సిపురంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పేరాడ తిలక్ తదితరులు



టెక్కలి: అంజనాపురం గ్రామంలో సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు



కంచిలి: పురుషోత్తపురంలో అభిప్రాయాలు సేకరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కవిటి: బి.గొనపపుట్టుగ పంచాయతీలో పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

'సామాజిక సేవలు విస్తృతం చేయాలి'



ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

టెక్కలి: ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడేలా వివిధ సంస్థలు సామాజిక సేవలను విస్తృతం చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి కోరారు. స్థానిక ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కిల్లి కృపారాణి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగకరంగా వాణిజ్య, వర్తక సంస్థలు సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, యూనియన్ బ్యాంక్ ఎఫ్‌జీఎం కేఎస్‌డీ శివవరప్రసాద్, రీజనల్ హెడ్ బీకేవీఎస్ఎస్ గురునాథ్ రావు, ఎల్‌డీఎం జీబీవీడీ హరిప్రసాద్, బ్రాంచ్ మేనేజర్లు డి.ఝాన్సీరాణి, ఎం.అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తదతరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ స్పందనకు 14 వినతులు



వినతులు స్వీకరిస్తున్న పరిపాలనాధికారి పద్మావతి

టెక్కలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనాధికారి పద్మావతి సోమవారం నిర్వహించిన స్పందన విభాగానికి 14 వినతులు అందాయి. మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని టెక్కలి అక్కపువీధికి చెందిన కె.వెంకటరమణతో పాటు మరి కొంతమంది కోరారు. అలాగే తాను పుట్టుకతో మూగవాడిని అయినప్పటికీ పదో తరగతి, ఐటీఐ ఉత్తీర్ణత సాధించానని తనకు ఉపాధి అవకాశం కల్పించాలని టెక్కలి మండలం భగవాన్‌పురం గ్రామానికి చెందిన శిమ్మ రాంబాబు కోరారు. తమ ఇళ్ల ముందు మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని టెక్కలి ఎన్టీఆర్ కాలనీకు చెందిన కున్నిపండా విన్నవించారు. తమ రేషన్‌కార్డుకు పోర్టబిలిటీ ద్వారా రేషన్ ఇవ్వాలని ఎన్టీఆర్ కాలనీకి చెందిన పిన్నింటి శంకర్రావు విన్నవించారు. సంతబొమ్మాళి మండలం కొత్తూరు గ్రామంలో వైఎస్సార్ జగనన్న కాలనీలో విద్యుత్, రహదారి సదుపాయం కల్పించాలని కాలనీవాసులు విన్నవించారు. ఇదే మండలం హనుమంతునాయుడుపేట గ్రామంలో చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పి.మహాలక్ష్మితో పాటు స్థానికులు ఫిర్యాదు చేశారు.

పరామర్శ

కంచిలి: మండలంలోని పురుషోత్తపురం పంచాయతీ పరిధి ఆర్.గెద్దలపాడు గ్రామానికి చెందిన ఉప్పాడ ఆదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అలాగే బొగాబెణి పంచాయతీ పరిధి జెన్నాగాయి గ్రామానికి చెందిన బుడ్డెపు సూర్యనారాయణరెడ్డి తండ్రి లోకనాథం రెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో ఈ రెండు కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయనతోపాటు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కొణపల సురేష్, బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం, పైల మోహనరావు, సభ్యుడు గుమ్మడి చంద్రయ్య, పురెళ్ల రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

కంచిలి: గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముండ్ల గ్రామంలో పంచాయతీ సాధారణ నిధులు రూ.5 లక్షల అంచనా వ్యయంతో సర్పంచ్ రామచంద్ర ప్రధాన్ ఆధ్వర్యంలో విశ్రాంతి మండపం నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, మండల జేసీఎస్ ఇన్‌చార్జి కొణపల సురేష్, కుంబరినౌగాం సర్పంచ్ హరిబంధు జన్ని, మాజీ సర్పంచ్ జగన్నథ్ బెహరా, ఖగేష్ గౌడో, బలరాం ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక భేటీ



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఆయన భార్య జెడ్పీటీసీ దువ్వాడ వాణి, కుమార్తెలు హైందవి, నవీన, అల్లుడు మోహన్‌లు కలిశారు. టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ కార్యక్రమాలపై వివరించారు.

– టెక్కలి

సంక్షిప్తంగా..

బావుల్లో క్లోరినేషన్



బావుల్లో క్లోరినేషన్ చేపడుతున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: వేసవిలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా క్లోరినేషన్ చేపడుతున్నట్లు పెద్దబొడ్డపాడు సర్పంచ్ తమ్మినాన ఢిల్లీరావు అన్నారు. గ్రామంలోని ప్రధాన బావుల్లో సోమవారం క్లోరినేషన్ చేపట్టారు. అలాగే పరిసరాలు, మురికి కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. నీటి ద్వారా ఎలాంటి వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు క్లోరినేషన్ చేశామన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

టెక్కలి: టెక్కలి బార్ అసోసియేషన్ సభ్యుడు సంపతిరావు సూర్యరాజుపై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో న్యాయవాదులు డి.భుజంగరావు, డి.ధర్మారావు, పి.చంద్రుడు, ఎస్.రమణారావు, ఎస్.ధర్మరాజు, దివాకర్, మల్లేష్, మన్మథరావు పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

మందస: మండలంలోని గిరిజన పంచాయతీ తాళ్లగురంటిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

35 మందికి నేత్రవైద్య పరీక్షలు

కంచిలి: మండలంలోని జె.బైరిపురం గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో, సోంపేట ఆరోగ్య వరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 35 మందికి కంటి పరీక్షలు జరిపారు. వీరిలో ఐదుగురికి కళ్లద్దాలు అవసరమని గుర్తించగా, మరో పది మందికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. మరో ఐదుగురికి కంటి ఆపరేషన్లు అవసరమని నేత్ర వైద్య సహాయకుడు వి.కిరణ్‌కుమార్ నిర్ధారించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేత ఇండుగు సీతారాం పాల్గొన్నారు.

పక్కాగా విద్యా కానుక కిట్లు

ఇచ్ఛాపురం రూరల్: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి ప్రతి విద్యార్థికీ పక్కాగా జగనన్న విద్యా కానుక కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో కురమాన అప్పారావు సూచించారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో సీఆర్పీలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, ఎమ్మార్సీ సిబ్బందితో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. కిట్లకు సంబంధించి పూర్తి వివరాలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంల నుంచి సేకరించాలన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

మందస: మందస ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి సోంపేట, మందస మండలాల్లోని అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి కె.వసుంధరాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. లింబుగాం, పిల్లిబుడారి సింగి, వాసుదేవపురం, రామయ్యపట్నం అంగన్‌వాడీ కేంద్రాల హెల్పర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 11 నుంచి 16వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు మందసలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

క్రీడలతో మానసికోల్లాసం

సోంపేట: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని బారువ గ్రామంలో మైత్రీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆటల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, బి.జగన్, తామాడ బుజ్జి, చిన్న పాల్గొన్నారు.

వాహనాల ద్వారా రేషన్ పంపిణీ

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా లబ్ధిదారుల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని డిప్యూటీ తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజ్ సూచించారు. అక్కుపల్లి రేషన్ డిపోపై వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం డిపోను పరిశీలించి డీలర్‌తో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు అందించాలని ఆదేశించారు. రేషన్ డిపోలపై ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు రెవెన్యూ అధికారులు ఇందిరా ప్రియదర్శిని తదితరులు ఉన్నారు.